నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 సంచిక: 363 | శనివారం, 30 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-






5 

# రాజకీయాలకు అతీతమైన శక్తి ఎన్టీఆర్

- ★ఆయన ఒక స్ఫూర్తి ప్రదాత!
- ★అంబేద్కర్, ఇందిరమ్మతో పాటు స్మరించుకోవాల్సిన 'జాతిరత్నం' ఎన్టీఆర్
- ★ఎందరో మేటి నాయకులను అందించారు
- ★విమర్శలు పట్టించుకోను.. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే 'ప్రజా పాలన'..
- ★30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'నిర్మాణం..
- ★అమీర్‌పేటలో విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

# అనారోగ్యంతో మున్సిపల్ కౌన్సిలర్ మృతి నివాళులర్పించిన కేటీఆర్



**సిరిసిల్ల, వాస్తవ తెలంగాణ** గుండెపోటుతో కన్నుమూశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ తరపున పోటీ చేసి 27వ వార్డులో విజయం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్లకు చేరుకుని పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ భావోద్వేగానికి గురై తీవ్ర విచారం వ్యక్తం వెంటనే పార్టీ శ్రేణులు, కాలనీవాసులు లర్పించారు. కౌన్సిలర్ గా ఎన్నికైన కొద్ది చెందడంతో కాలనీలో విషాదఛాయలు కేటీఆర్ తో పాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జిందం కళా చక్రపాణి, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పరామర్శించారు.

శుక్రవారం తెల్లవారుజామున ఎన్నికల్లో కాసర్ల పద్మ బిఆర్ఎస్ పార్టీ సాధించారు. కాసర్ల పద్మ గుండెపోటుతో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ భౌతికకాయానికి నివాళులను అర్పించి, సానుభూతిని వ్యక్తం చేశారు. ఒక్కసారిగా చేశారు. కౌన్సిలర్ మరణ వార్త తెలిసిన మృతురాలి ఇంటికి చేరుకొని నివాళు నెలలకే అనారోగ్యంతో ఆమె మృతి అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని తోట ఆగయ్య, మున్సిపల్ చైర్పర్సన్

# నూతన డిజిపి సి.వి. ఆనంద్ ను కలిసిన సీఐటీయు రాష్ట్ర నాయకులు




**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా నియమితులైన సి.వి. ఆనంద్, ఐపిఎస్ కు సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తో పాటు రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ ఇవాళ డిజిపి కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కార్మిక, ప్రజాతంత్ర ఉద్యమాల నిర్వహణలో పోలీస్ శాఖ ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలని కోరారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కార్మిక సమ్మెలు, ప్రజా ఉద్యమాలు, ఆందోళనా–పోరాటాల పట్ల పోలీస్ శాఖ దురుసుగా వ్యవహరించిందని, ఈ ఘటనలను నూతన డిజిపి ప్రజాతంత్ర కోణంలో పరిశీలించాలని పోలీస్ శాఖకు తగిన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రాహుల్‌తో గాంధీతో వైఎస్ షర్మిల భేటీ..



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలో అక్కడ రాజ్యసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆమె రాహుల్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతంతో పాటు వివిధ అంశాలపై రాహుల్‌గాంధీ పలు సూచనలు చేసినట్లు షర్మిల 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# ముగిసిన భగీరథ్ పోలీసు కస్టడీ.. చర్లపల్లి జైలుకు తరలింపు



**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్ పోలీసు కస్టడీ ముగిసింది. భగీరథ్ ను పోలీసులు మూడు రోజుల పాటు విచారించారు. విచారణ ముగియడంతో భగీరథ్ ను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి జైలుకు తరలించారు.

# సింగరేణి, ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** సింగరేణి, ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ మోసం చేసిందని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ కు చెందిన సీనియర్ నాయకులు, మాజీ మంత్రి బోడ జనార్థన్, అనుచరులతో కలిసి తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి కవిత సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రిగా, ఆర్టీసీ చైర్మెన్ గా పని చేసిన జనార్థన్ చేరికతో పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనకు పార్టీలో ప్రాధాన్యమిస్తామని తెలిపారు. మినిమం వేజెస్ ఫిక్స్ చేశామంటూనే కాంగ్రెస్ సర్కార్ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో సబ్బండ తెలంగాణ వర్గాల గతి మార్చే అభివృద్ధి ప్రణాళికను ప్రకటిస్తామని కవిత తెలిపారు. ఆ ప్రణాళిక తెలంగాణలో విప్లవాత్మక మార్పులు తెస్తుందని కవిత చెప్పారు. తమ పార్టీ సమసమాజ స్థాపన కోసం ఏర్పడిందని... తాము కచ్చితంగా తెలంగాణ ప్రజల ఇంటి పార్టీగా మారుతామన్నారు. జనం బాట కార్యక్రమం లో ప్రస్తావించిన సమస్యల్లో 25 సమస్యలకు పరిష్కారం లభించిదని తెలిపారు.పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్ పై మనం ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి సమీక్షించి, ఉద్యమాలు చేయకండి మేము పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. నల్లగొండలో 35 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి పనులను జనంబాటలో ప్రస్తావిస్తే పనులను ప్రారంభించారని



కవిత గుర్తు చేశారు. ఆరేళ్ల క్రితం మల్కాజ్ గిరి ఎంపీగా రేవంత్ రెడ్డి, అప్పటి సీఎం కు కార్మికులకు మినిమమ్ వేజెస్ రూ.20 వేలు ఉండాలని కోరారని కవిత గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా తానే ఆ క్యాటగిరీ కార్మికులకు రూ.16 వేల వేతనం ఇస్తామని గొప్పగా చెప్పి నయవంచనకు గురి చేశారని విమర్శించారు. సింగరేణిలో ఒక్క రూపాయితో అయ్యే పనులకు రూ.10 ఖర్చు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. జనార్ధన్ సహకారంతో సింగరేణి కార్మికుల కోసం మరింత గట్టిగా పోరాడుతామని తెలిపారు. ఆర్టీసీ డ్రైవ్ రాజు గౌడ్ బలిదానం చేసుకునేంత వరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీ ఊసెత్తలేదని కాంగ్రెస్ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వద్దు కొనాలని కోరిన ఆర్టీసీ డ్రైవర్ ను ఉద్యోగం నుంచి తీసేసి పోరాడితే వెనక్కి తగ్గారని తెలిపారు. జనార్థన్ సహకారంతో ఆర్టీసీ కార్మికుల కోసం కూడా పోరాటం చేస్తామని తెలిపారు.

**ఎన్టీఆర్, కేసీఆర్ కన్న ఉన్నతంగా కవిత**

ఎన్టీఆర్, కేసీఆర్ కన్నా కల్వకుంట్ల కవిత ఉన్నతంగా ఆలోచించారని బోడ జనార్థన్ అన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఎన్టీఆర్, నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కేసీఆర్ వస్తే కవిత పాంచజన్యం పేరుతో ఐదు కీలకాంశాలతో ముందుకొస్తున్నారని తెలిపారు. మహిళ ముఖ్యమంత్రి అయితే తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక నుంచి కాంగ్రెస్ పై పెద్ద ఎత్తున పోరాటం చేస్తానని, టీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# 20 లక్షల ఇండ్లు కట్టిస్తేనే ఓట్లడగాలి



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** హైదరాబాద్‌లో 20 లక్షల ఇండ్లు కట్టిస్తేనే ప్రజలను ఓట్లు అడగాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టాకే ఓట్లు అడుగుతామని సవాల్ చేసిన మంత్రి పొంగులేటికి ఆ మాట నిలబెట్టుకునే దమ్ముందా అని ప్రశ్నించారు. సవాళ్లు చేయడం, ఆపై పారి పోవడం నీతిలేని కాంగ్రెస్ నేతలకు అలవాటేనని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శపథాలు చేయడం కాదనీ, చాతనైతే చేసి చూపించాలని కోరారు. దమ్ముంటే మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని ప్రతినబూనాలని సవాల్ విసిరారు. తాము కట్టిన ఒక్కో డబుల్ బెడ్రూంకు ఏడు ఇందిరమ్మ ఇండ్లతో సమానమని పేర్కొన్నారు. వారికి చిత్తశుద్ధి, సత్తా ఉంటే తాము కట్టిన వాటికి మించి హైదరాబాద్‌లో డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టాలని డిమాండ్ చేశారు. తాము ఇండ్లు కడితే, కాంగ్రెస్ ప్రభుత్వం కూల గొడుతున్నదని విమర్శించారు. గత రెండున్నర ఏండ్లలో హైదరాబాద్ నగరంలో కట్టిన ఇండ్లు ఎన్ని పడగొట్టిన ఇండ్లు ఎన్ని అనే దానిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందాఅని ప్రశ్నించారు. దీపావళికి బాంబులు పేలుస్తామని చెప్పి తుస్సు మనిపించిన 'తుపేల్ మిని స్టర్', 'మిస్టర్ బాం బులేటి' అని ఎద్దేవా చేశారు. పొంగు లేటి మాదిరి కోహినూరు హోటల్లో కాళ్లు పట్టుకుని, ఢిల్లీకి లొంగిపోయి కేసుల నుంచి తప్పించుకునే ఉపాయం తమకు తెలియదని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖను అడ్డుపెట్టుకుని భూభారతిలో బ్లాక్ లిస్టులు, బ్లాక్ మెయిల్ దందాలు చేసి దండుకునే ల్యాండ్ గేమ్స్, గూండాలను ఉసిగొల్పి సామాన్యులపై దౌర్జన్యాలు చేసి భూములను బుక్క పట్టడం తమకు తెలియని తెలిపారు. అడ్డదారుల్లో కొడుకు కంపెనీకి రూ.వేల కోట్ల కాంట్రాక్టులు ఇప్పించుకునే అవినీతి కిటుకులు, అక్రమ క్రషర్లు నడుపుతూ అడ్డగోలుగా ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టే చిట్కాలు తమకు తెలియవని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల నేతల మీద అహంకారంతో పేపర్లు విసిరికొట్టడం కూడా తమకు తెలియదని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఆత్మగౌరవ గృహాలు కట్టామని గుర్తు చేశారు. హైదరాబాద్ మహా నగరంలో ఏకంగా లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించిన ఘనత తమదేనని తెలిపారు.

ప్రభుత్వం ఎన్ని పనికిమాలిన ప్రగల్భాలు పలికినా, ఎన్ని డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్ల ఎగవేత ద్రోహాన్ని ప్రశ్నించకుండా విడిచిపెట్టబోమనిఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కాప్రా డిసి శ్రీహరి ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం..

**దోమల నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం.**




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో ఎంటమాలజీ విభాగము సిబ్బంది సాయిబాబా నగర్ కాలనీ లో దోమలు అభివృద్ధి చెందకుండా ఉ ండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఫ్రైడే ఫ్రైడే ఎక్కు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ప్రజలు మీ ఇళ్లలో పూల కొండల్లో కూలర్లలో, ఇతర నీరు నిలువు చేసే పాత్రలలో నీటిని వారానికి ఒకసారి తొలగించాలని లేనిపక్షంలో దోమల ఆరువాలు అభివృద్ధి చెంది దోమలు అభివృద్ధి చెందే మలేరియా డెంగ్యూ చికెన్ గుండాల అంటే ప్రాణాంతకమైన వ్యాధులు వ్యాపిస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, ఎంటమాలజీ ఏ ఈ రమేష్, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ యంటమూలజీ సిబ్బంది, ఆశ వర్కర్లు, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారులు చేయూత యాప్ లో నమోదు చేసుకోవాలి



**కూకట్ పల్లి మే 29 (వాస్తవ తెలంగాణ )**కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి వార్డు కార్యాలయంలో వృద్ధాప్య, వితంతువు, దివ్యాంగుల పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వ రూపొందించిన "చేయూత" యాప్‌లో నమోదు చేసే కార్యక్రమం కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ముఖ గుర్తింపు ఫోటోలు సేకరించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ ప్రక్రియ నిర్వహించబడుతుందని వెల్లడించారు. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ వి.ఆర్.కె పాప గౌడ్, రిసెర్చ్ పర్సన్ జానకి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అధికారులు తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులు చేయూత యాప్ లో నమోదు చేసుకోవాలి.

# లెజెండరీ అవార్డులు పొందిన వారిని అభినందించిన బండి రమేష్



**కూకట్ పల్లి మే 29 (వాస్తవ తెలంగాణ )** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు లెజెండరీ అవార్డ్స్ ప్రధానోత్సవం గురువారం ఫిలింనగర్ క్లబ్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయి సినీ రంగంలో విశేష ప్రతిభ చూపిన పలువురు పెద్దలకు ఎన్టీఆర్ లెగసి అవార్డులను బండి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి రమేష్ చిత్ర ప్రముఖులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అవార్డులు పొందిన వారిని కళామతల్లి ముద్దుబిడ్డలని రమేష్ అభినందించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం పేదలకు ఎంతో వరం సర్పంచ్ పామేనా అంజమ్మ

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 29** ఎమ్మెన్నార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో తాడు దాన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉ చిత వైద్య శిబిరం నిర్వహించారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మరియు 50 వసంతాలు పూర్తిచేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన శిబిరానికి గ్రామ ప్రజలు మంచి స్పందన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మొత్తం 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు రక్తపోటు షుగర్ సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు చేపట్టా రు వైద్యులకు సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు ప్రజలకు ఆరోగ్యం పై పలు సూచనలు చేశారు ఆహారపు అలవాట్లు రక్తపోటు మధుమేహం వంటి సమస్యలపై అవగాహన కల్పించారు ఈ ఉచిత వైద్య శిబిరంలో తాడు దాన్ పల్లి గ్రామ సర్పంచ్ పామేనోల్ల అంజమ్మ ఉప సర్పంచ్ మౌలానా వార్డు సభ్యులు హాజరయ్యారు ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయం వ్యక్తం చేశారు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు తరచూ నిర్వహిస్తే మరింత మందికి ప్రయోజనం చేకూరుతుందని సర్పంచ్ పేర్కొన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌలానా వార్డు సభ్యులు బాలరాజ్ జయమ్మ పంచాయతీ కార్యదర్శి డా. సిద్ధమ్మ డాక్టర్స్ యువత అధ్యక్షుడు కాశీనాథ్ మక్కు దళి మైముద్ రషీద్ హైమద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాకతో చర్లపల్లి కృష్ణారెడ్డి నాగర్ వాసులకు తొలగిన ఇబ్బందులు



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డి నగర్ కాలనీ ప్రజలు ఎన్ఎఫ్‌సీ గ్రౌండ్‌కు ఆనుకుని ఉన్న కంపౌండ్ వాల్ పక్కన అధికంగా పెరిగిన చెట్ల కారణంగా పాముల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్‌సీ శాఖ అధికారులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి సమస్యను వివరించగా, వారు సానుకూలంగా స్పందించి కంపౌండ్ వాల్‌కు ఆనుకుని ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, ట్రెజరర్ శంకర్ నాయక్, అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# పైపులైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి మే 29 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి** సర్కిల్ బరత్ నగర్ హెచ్.ఐ.జి వద్ద శుక్రవారం 14 లక్షల రూపాయలతో నూతన పైప్లైన్ పనులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత అని గతంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిదులు కొరత లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతినిత్యం ఏదో ఒకచోట శంకుస్థాపన నిర్వహించేవారుమని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండున్నర సంవత్సరాలైనా కూడా నియోజకవర్గానికి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం లేదని అరకొర నిధులతో అభివృద్ధిని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తామని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని అఖండ మెజారిటీతో మూడుసార్లు గెలిపించిన ప్రజల రుణం ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా సరే ఓర్చుకుని ముందుకు వెళ్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బిక్షపతి బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం డివిజన్ లో హ్యాపీ మూమెంట్ బ్యాంకెట్ హాల్ ప్రారంభం..

**అందరికీ అందుబాటులో బ్యాంకెట్ హాల్..విశ్వనాథ్**
**నాగారం అభివృద్ధి చెందాలంటే ఇలా ఆధునిక బ్యాంకెట్ హాల్ రావాలి. ముప్పు శ్రీనివాస్ రెడ్డి**




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో సత్యనారాయణ కాలనీ రోడ్ నెంబర్ 5 లో హ్యాపీ మూమెంట్ బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగారం డివిజన్ ప్రముకులు పాల్గొన్నారు.పాల్గొన్న ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాగారం డివిజన్ అభివృద్ధి లో బాగామే ఇలాంటి ఆధునిక, బ్యాంకెట్ హాల్ లు రావడం. ఈ బ్యాంకెట్ హాల్ అభివృద్ధి చెందాలని, అందుకు మా వంతు సహకారం ఉంటుంది అని నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు మరియు నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి, మరియు వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్,లి ఈ కార్యక్రమనికి హాజరయ్యారు.విచ్చేసినా ప్రతి ఒక్కరికీ విశ్వనాథ్ శాలువా తో సన్మానించారు.



# దోషులకు శిక్షపడటం ఎన్నో ఏళ్లు పట్టదు. తస్మాత్ జాగ్రత్త..

**జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సో కేస్ లో నిందితుడికి శిక్షా ఖరారు.**



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతం లో డిసెంబర్ 1 2024 జవహర్ నగర్ పిఎస్ పరిధిలో సిఆర్పిఎఫ్ అరుంధతి నగర్ కు చెందిన ఆరు సంవత్సరాల బాలికపై.ఇఇఇ అత్యాచారం కేసులో పోక్సో సెక్షన్ కింద కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో నిందితుడైన అలహాబాద్ కు చెందిన పర్వేష్ యాదవ్ వయస్సు 25 సంవత్సరాలు అరుంధతి నగర్ చీ/శీ అలహాబాద్ ,ఉత్తరప్రదేశ్ అతన్ని డిసెంబర్ 6 ,2024 అరెస్ట్ చేసి కోర్టులో ప్రొడ్యూస్ చేయగా అతనిని రిమాండ్కు తరలించడం జరిగింది. అప్పటినుండి పరమేష్ యాదవ్ చెర్లపల్లి జైల్లోనే శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే ఇట్టి కేసులో మేడ్చల్ లోని పోక్సో కోర్టు విచారణ జరిపి నిందితుడు పై నేరారూపణ ఉండటంవల్ల ఈరోజు తుది తీర్పులో అతనికి పదివేల రూపాయల జరిమానా మరియు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించబడింది. అని జవహర్ నాగర్ పోలీస్ అధికారులు తెలిపారు.

# నాగారం లో హ్యాపీ మూమెంట్ బ్యాంకెట్ హాల్ ప్రారంభం లో బీజేపీ నాయకులు..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో శుక్రవారం నాగారం డివిజన్ 5 లో గల సత్యనారాయణ కాలనీలో హ్యాపీ మూమెంట్స్ బ్యాంక్ ఆల్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ బిజెపి కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతాం శెట్టి వెంకటేశ్వరరావు పటేల్ ,బిజెపి సీనియర్ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి జూపల్లి నరేష్, సత్యనారాయణ కాలనీ అధ్యక్షులు రంగారెడ్డి మధు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బ్యాంక్ హాల్ యజమాని విశ్వనాథ్ వివిధ పార్టీల నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలకడం జరిగింది.

# దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట వార్డులో థై బజార్, మార్కెట్ ప్రాంతాల్లో పర్యటించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్,





**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట వార్డులో థై బజార్, మార్కెట్ ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు (ఖ+ఱం) మరియు ఓపెన్ నాలాలలో పేరుకుపోయిన సిల్ట్, మురుగు, చెత్త తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వారి ఆదేశాల మేరకు ఈరోజు సంబంధిత ప్రాంతాల్లో డ్రైనేజీ డీసిల్టింగ్, పూడికతీత పనులు వేగంగా నిర్వహించబడుతున్నాయి. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు, ముంపు సమస్యలు తలెత్తకుండా నాలాల శుభ్రత పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించినారు.

# కీసర సర్కిల్ చెన్నాపురం లో డిసి వసంత అద్వర్యం లో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం




**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాలమేరకు కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో ఈరోజ ఎంటమాలజీ విభాగం వారు దోమల నివారణ అవగాహన (ఫ్రైడే-డ్రైడే) కార్యక్రమం కీసర సర్కిల్ చంద్రపురి కాలనీ డివిజన్ చెన్నాపురం లో దోమకాటు వ్యాధులపై అవగాహన (దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా) కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఈ భాస్కర్, తిరుపతి రాజు,వార్డ్ ఎంటమాలజీ సూపర్వైజర్లు , శ్రీనివాస్, స్వామి. మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు,ఎంటమాలజీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.


# ఎమ్మెల్యే రాకతో చర్లపల్లి కృష్ణారెడ్డి నాగర్ వాసులకు తొలగిన ఇబ్బందులు





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డి నగర్ కాలనీ ప్రజలు ఎన్ఎఫ్సీ గ్రౌండ్కు ఆనుకుని ఉన్న కంపౌండ్ వాల్ పక్కన అధికంగా పెరిగిన చెట్ల కారణంగా పాముల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎన్ఎఫ్సీ శాఖ అధికారులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి సమస్యను వివరించగా, వారు సానుకూలంగా స్పందించి కంపౌండ్ వాల్కు ఆనుకుని ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, ట్రెజరర్ శంకర్ నాయక్, అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్ద పీట




**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /.** కంటోన్మెంట్‌లో 2.07 కోట్ల రుణ చెక్కుల పంపిణీ, ఆడబిడ్డలకు చీరెల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి దార్శనిక నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ద్వారా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకుల ద్వారా మంజూరైన 2 కోట్ల 7 లక్షల 50 వేల రూపాయల రుణ చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారి మహా సంకల్పానికి కంటోన్మెంట్ నుండి శ్రీకారం చుడుతున్నామని, ఈ రుణాలు అప్పులు కావు - ఆడబిడ్డల ఆత్మగౌరవానికి సీఎం గారు ఇస్తున్న పెట్టుబడులని, వీటిని ఇంటి ఖర్చులకు కాకుండా వ్యాపార సామ్రాజ్యాలు నిర్మించడానికి వినియోగించాలని, సహాయం తీసుకునే స్థాయి నుండి సహాయం చేసే స్థాయికి, పన్నులు కట్టే శక్తిగా మహిళలు ఎదగాలని ఇదే ముఖ్యమంత్రి గారి విజన్ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దే కార్యక్రమంలో భాగంగా సూపర్ బజార్ లు, బస్సులు, పెట్రోల్ బంక్ లు, గోదాములు, క్యాంటీన్ల నిర్వహణ వంటి వ్యాపారాలను మీతో చేపించాలనే సంకల్పంతో ఉందని, మీరు కూడా ముందుకు రావాలని చెప్పారు. అనంతరం ప్రభుత్వం ఆడబిడ్డలకు అందిస్తున్న చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఇది కేవలం చీర కాదు - తెలంగాణ ఆడబిడ్డలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న గౌరవానికి, ప్రేమకు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి పాలనలో ప్రతి పథకం పారదర్శకంగా, ప్రతి రూపాయి లబ్ధిదారుడికి చేరుతోందని, కంటోన్మెంట్ నుండి కోటీశ్వరులైన మహిళలను తయారుచేసి సీఎం గారి ముందు నిలబెడతామని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి ప్రకాష్, బ్యాంకు అధికారులు ప్రదీప్, నర్సింహ మూర్తి, ఆర్ పి లు, ఓబి లు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బీజేపీ ప్రశిక్షణ శిబిరంలో తొండ రవి..

**ప్రగతి రిసార్ట్స్‌లో జరిగిన మహాభియాన్‌కు హాజరైన ఎస్సీ మోర్చా వైస్ ప్రెసిడెంట్.. పలువురు నేతలతో కలిసి పాల్గొన్న తొండ రవి..**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రంగారెడ్డి జిల్లా ప్రగతి రిసార్ట్స్ లో శుక్రవారం నుండి జరుగుతున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026, రంగారెడ్డి జిల్లా రూరల్ ప్రశిక్షణ శిబిరంలో తెలంగాణ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తొండ రవి పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎస్సీ మోర్చా ఎర్రోళ్ల రాజకుమార్, బీర్ల సురేష్, మధుమోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనంతరెడ్డి తదితరులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ శిబిరంలో పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బౌరంపేట లోని ల్యాండ్‌మార్క్-2 ప్రాంతాన్ని సందర్శించిన జోనల్ కమిషనర్ పింకేశ్ కుమార్,

## అండర్ గ్రౌండ్ భూగర్భ డ్రైనేజీ సమస్యలను గురించి అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేస్తాం



**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ప్రతిరోజు ఒక వార్డును పరిశీలించే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం జోనల్ కమిషనర్ పింకేశ్ కుమార్, ఐ ఏ ఎస్ బౌరంపేట లోని ల్యాండ్‌మార్క్-2 ప్రాంతాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, గార్బేజ్ లేకుండా శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్ సైడ్‌లో ఉన్న జడణ వ్యర్థాలను వెంటనే తరలించాలని అధికారులకు ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు చెత్తను అందించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా కమర్షియల్ షాపులు, హోటళ్ల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, అలా చేయని వారిపై "నో బిన్ -- నో లైసెన్స్" విధానం అమలు చేయడంతో పాటు పెనాల్టీలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్, డిప్యూటీ ఇంజనీర్లు అన్వేష్ రెడ్డి, పాపమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేందర్ నాయక్, అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్, జాఖీరాలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం..

**కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి..**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శంకర్ పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామ శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో గత రెండు రోజులుగా జరిగిన పండిత్ దీన్ దయాల్ జిల్లా శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాల్లో మోడీ ప్రభంజనం నడుస్తుందని, దీన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ పాలన ఇష్టానుసారంగా నడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో మహిళలకు ఇచ్చిన ఫ్రీ బస్సు తప్ప ఏ హామీని నెరవేర్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఎటువంటి ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఏ పార్టీ పొత్తు పెట్టుకున్న తెలంగాణ ప్రజలు సహించబోరని, ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని కూడా ముందుకు సాగించడం లేదని, గ్రామ పంచాయతీల అభివృద్ధి, పార్టీల అభివృద్ధి, మహిళా పొదుపు సంఘాలకు రుణాలు, ఇందిరమ్మ ఇల్లాలు కూడా కేంద్రం వాటా ఉందని వివరించారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎదుగుదలని ఓర్వలేక కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు ఒక్కటై బిజెపి పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బిజెపి పార్టీ తరఫున పోరాడి తెలంగాణ రాష్ట్రంకు ఎన్నో కోట్ల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి లో భాగస్వామ్యం కావడం జరుగుతుందని అన్నారు. ఎక్కడా లేనివిధంగా రంగారెడ్డి జిల్లా లోని శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామానికి రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తీసుకువచ్చి దేశవ్యాప్తంగా పేరుని తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు రాంభూపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతమైన శక్తి ఎన్టీఆర్

**జూబ్లీహిల్స్:వాస్తవ తెలంగాణ** తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కేవలం ఒక పార్టీకో, వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదని, దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. దేశ చరిత్ర నుంచి ఎవరిని స్ఫూర్తి పొందాలన్నా ముగ్గురు జాతి రత్నాలను తలచుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని గురువారం సీఎం ఆవిష్కరించారు. అనంతరం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అధ్యక్ష?తన జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**ముగ్గురు 'జాతిరత్నాల' స్ఫూర్తితో ముందుకు..**
దేశ చరిత్రను తిరగరాసిన ముగ్గురు గొప్ప నేతలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సీఎం సూచించారు. రాజ్యాంగం ద్వారా పేదలకు ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్, భూసంస్కరణలతో పేదలకు భూమిపై హక్కు కల్పించిన ఇందిరా గాంధీ, నీతి -- నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచిన ఎన్టీఆర్.. ఈ ముగ్గురూ మానవ మనుగడ ఉన్నంత కాలం స్మరించుకోవాల్సిన 'జాతిరత్నాలు' అని చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయి ఉండి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడంపై వస్తున్న విమర్శలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. 'ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం నాకు జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకం. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఆయన ఒక మహాశక్తి. ఆనాడు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, మర్రి చెన్నారెడ్డి వంటి నేతలను దేశానికి అందిస్తే.. తుమ్మల నాగేశ్వరరావు, మహేందర్ రెడ్డి, కడియం శ్రీహరి వంటి వారితోపాటు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా ఎన్టీఆర్ గుర్తించి మంచి నాయకులుగా తీర్చిదిద్దారు' అని అన్నారు.

**సంక్షేమంలో అన్నగారి బాట..**
నేటి ప్రభుత్వ పథకాల వెనుక ఎన్టీఆర్ ఆలోచనలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'మేము అమలు చేస్తున్న సన్నబియ్యం పథకానికి ఎన్టీఆర్ తెచ్చిన రూ. 2 కిలో బియ్యం పథకమే పునాది. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత ఆయనది. రాజీవ్ గాంధీ తెచ్చిన రిజర్వేషన్లను అమలు చేసి బలహీన వర్గాలను పాలకులుగా మార్చిన ప్రజాస్వామ్యవాది ఎన్టీఆర్' అని సీఎం కొనియాడారు.

**లక్ష్యం 'భారత్ ఫ్యూచర్ సిటీ'**
హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెడతామని సీఎం చెప్పారు

తాము 30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తామన్నారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలను ఇక్కడికి రప్పించి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. 2034 వరకు ప్రజా ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్ష?్నలు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, సినీ, రాజకీయ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# గీతంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ

## వృత్తి వికాస కార్యక్రమంలో శిక్షకులుగా ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు




**వటాన్‌చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సహజంగా భౌతికశాస్త్రం అంటే విద్యార్థులకు కొంచెం సంకోచం ఉంటుంది. ఆ భావనను పూర్తిగా మార్చివేసి, విద్యార్థుల మక్కువను చూరగొనే పాఠ్యాంశంగా దానిని మలచాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సంకల్పించింది. దానికోసం, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం.ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రంలోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాలపై ప్రత్యేక సెషన్లను కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది.ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు వంటి అంశాలు ఉంటాయి.ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్ సీకి చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు.

ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమ్వనకర్తలు షామాబీ (77802 74121) లేదా గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.

# ఎన్టీఆర్ లెగసి అవార్డులను అందజేసిన బండి రమేష్




**కూకట్‌పల్లి వాస్తవ తెలంగాణన్యూస్** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు లెజెండరీ అవార్డ్స్ ప్రధానోత్సవం గురువారం ఫిలింనగర్ క్లబ్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీరంగంలో విశేష ప్రతిభ చూపిన పలువురు పెద్దలకు ఎన్టీఆర్ లెగసి అవార్డులను బండి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి రమేష్ చిత్ర ప్రముఖులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అవార్డులు పొందిన వారిని కళామతల్లి ముద్దుబిడ్డలని రమేష్ అభినందించారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ,మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం,తెలుగుజాతి కీర్తి మకుటం, తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ, మాజీ ముఖ్యమంత్రి వర్యులు , స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని 100 ఫీట్ రోడ్డు లో త్రివేణి సర్కిల్ లో పద్మ , స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె



శ్రీనివాస రావు , ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమం లో పోతుల రాజేందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ గ్రామ శివారులో వారణాసి హోటల్ రెస్టారెంట్ ప్రారంభం



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** మల్కాపూర్ గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన వారణాసి హోటల్ రెస్టారెంట్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రారంభించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో హోటల్‌ను ఏర్పాటు చేయడంపై వారు నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా యువత స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ముందుకు రావాలని సూచించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇలాంటి వ్యాపార సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం హోటల్ నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విఠల్ , గోవర్ధన్ , శ్రీధర్ రెడ్డి, గోవర్ధన్ నాయక్ ,అంజాద్,దేవేందర్ తదితరులు ఉన్నారు.

# అణు నిల్వలపైనే ఫోకస్!

## యుద్ధంపై ట్రంప్ మడత పేచి



ఇరాన్‌తో అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అత్యధిక శుద్ధి చేసిన యురేనియం నిల్వల విషయంలో మూడు కఠినమైన షరతులను విధించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణను పొడిగించి, ఆ ప్రాంతంలో స్థిరత్వం తీసుకువచ్చేందుకు దౌత్యపరమైన చర్చలు తీవ్రమైన నేపథ్యంలో ట్రంప్ ఈ డిమాండ్లను ముందుకు తెచ్చారు. అమెరికా నివేదికల ప్రకారం ట్రంప్ విధించిన మూడు షరతులు ఇరాన్ యురేనియం నిల్వలపైనే ప్రధానంగా కేంద్రీకృతమై ఉన్నాయి.

వాస్తవ తెలంగాణ

1. ఇరాన్ తన యురేనియం నిల్వలను పూర్తిగా అమెరికాకు బదిలీ చేయాలి.
2. లేదా, అంతర్జాతీయ పర్యవేక్షణకు వీలయ్యేలా ఆ నిల్వలను ఇరాన్ భూభాగంలోనే ధ్వంసం చేయాలి.
3. లేదంటే, ఇరు పక్షాలు అంగీకరించిన మరో ప్రదేశంలోనైనా వాటిని నిర్మూలించాలి.

- అణు ఒప్పందంపై మూడు కఠిన షరతులు
- శుద్ధి చేసిన యురేనియం నిల్వలపై ప్రధానంగా దృష్టి
- తాత్కాలిక కాల్పుల విరమణ పొడిగింపుపై కొనసాగుతున్న చర్చలు
- ఒప్పందంపై తొందరపడొద్దని అధికారులకు ట్రంప్ స్పష్టమైన ఆదేశాలు

అణ్వాయుధాల తయారీకి దగ్గరగా ఉన్న యురేనియం నిల్వల విషయంలో వాషింగ్టన్ ఏమాత్రం రాజీపడబోదని ఈ షరతులు తెలియజేస్తున్నాయి. ఇరాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధ దేశంగా మారకుండా చూడటమే తమ అంతిమ లక్ష్యమని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ట్రంప్ పదేపదే స్పష్టం చేస్తున్నారు.




### నేపథ్యం, తాజా పరిణామాలు

2026 ప్రథమార్థంలో ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష సైనిక ఘర్షణల తర్వాత ఈ చర్చలు తిరిగి ఊపందుకున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న 60 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే లక్ష్యంతో ఈ చర్చలు కొనసాగుతున్నాయి. కీలకమైన హర్మూజ్ జలసంధిని అంతర్జాతీయ నౌకా రవాణాకు తిరిగి తెరవడం, కొన్ని ఆంక్షలను సడలించడం, ఇరాన్ అణు కార్యక్రమాన్ని పరిమితం చేయడం వంటి అంశాలు కూడా చర్చల్లో ఉన్నాయి. ఈ నెల 29 నాటికి కాల్పుల విరమణ పొడిగింపు అంశం పరిశీలనలో ఉంది. రాబోయే వారాల్లో అణు సమస్యలపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. యురేనియం స్థాయిలపై కొంత రాజీకి ఇరాన్ సుముఖత చూపుతున్నప్పటికీ, శుద్ధి హక్కులు, ఆంక్షల ఉపసంహరణ వంటి విషయాల్లో ఇరు పక్షాల మధ్య ఇంకా గణనీయమైన భేదాభిప్రాయాలు ఉన్నాయి.

### తొందరపాటు వద్దు

మరోపక్క, ఒప్పందం కుదుర్చుకోవడంలో తొందరపడొద్దని ట్రంప్ తన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. దౌత్యం విఫలమైతే సైనిక చర్యకు సిద్ధంగా ఉన్నామని కూడా ఆయన హెచ్చరించారు. ఇరాన్ అణు సామర్థ్యానికి వ్యతిరేకంగా బలమైన హామీలు ఉండాలని ఇజ్రాయెల్ వంటి మిత్రదేశాలు కోరు తుండగా, ఒప్పందం విషయంలో మెతక వైఖరి వద్దని కొందరు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు ట్రంప్‌పై ఒత్తిడి తెస్తున్నారు.

# పిరమల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ను ప్రారంభించిన యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్






**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన పిరమల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ అల్విన్ కాలనీ బ్రాంచ్ ను యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాజ్ గౌడ్, సంతోష్ బిరాధర్, అభి గౌడ్, బ్రాంచ్ మేనేజర్ సౌమ్య, సిబ్బంది నాగశిరీష, రాజు, అనూష, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి



**కందుకూరు:వాస్తవ తెలంగాణ** ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును భవిష్యత్‌లో ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతామని ఐటీ, పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూ పరిధిలో ఉన్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు అథారిటీ భవనాన్ని గురువారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని జూన్ 2 లేదా 3 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. తేదీపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఇక్కడ తీసుకునే ప్రతి కార్యాచరణా గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా స్పష్టమైన దృక్పథంతో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం వేస్తున్న పునాదులపై రాబోయే రోజుల్లో ఆధునిక నిర్మాణాలు వెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని, తమ ప్రభుత్వ హయాంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే నగరంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. పోలీస్ కమిషనరేట్ ఏర్పాటుతోపాటు గ్లోబల్ ప్రెనవతెలంగాణ–కందుకూరుజెన్స్ కలిగిన ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చట్టం ద్వారా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఫ్యూచర్ సిటీ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్‌లో కొనసాగుతున్న యూనివర్సిటీకి శాశ్వత క్యాంపస్ నిర్మాణం జరుగుతోందని, పనుల పురోగతిని సమీక్షించి పనులను మరింత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ కె.శశాంక, మహేశ్వరం డీసీపీ కె.నారాయణ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి, టీపీసీసీ కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, సర్పంచులు విస్లావ శ్రీను నాయక్, వెంకటేష్, సురేష్, సరికొండ జగన్, కాకి నరసింహా, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్దకంజర్ల మల్లన్నస్వామి, బీరప్ప దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం



**పటాన్‌చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయాల నిర్మాణాలను సొంత నిధులతో అతి త్వరలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం పెద్ద కంజర్ల గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పుర ప్రముఖులతో కలిసి ఆలయ నిర్మాణాలను పరిశీలించారు. గతంలో ఆలయ నిర్మాణాల కోసం 10 లక్షల రూపాయల విరాళాలు అందించినట్లు తెలిపారు. మరో మూడు నెలల్లో ఆలయ నిర్మాణాలు పూర్తి చేసేలా 40 లక్షల రూపాయల విరాళం అందించనున్నట్లు తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఫంక్షన్ హాల్, మైనార్టీ ఫంక్షన్ హాల్స్ బ్యాలెన్స్ పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. చిన్న కంజర్ల రహదారిని సైతం విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నూతన దేవాలయాలు, మసీదులు, ఆశిర్ఖానాలు, చర్చిలను సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఐనోలు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక.ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని.. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని.. త్వరలో గ్రామంలో పర్యటించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్, దుర్గారెడ్డి, హరీష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సల్మాన్ ఖాన్, నసీమా బేగం, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన.. గర్భిణులకు 1000 రోజుల ప్రాముఖ్యత వివరణ



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో మండల అంగన్‌వాడీ ఇన్‌చార్జి కవిత ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్యా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ హాజరై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పూర్వ ప్రాథమిక విద్య ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం మండల వైద్య అధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో గర్భిణులకు తొలి 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భధారణ ప్రారంభం నుంచి చిన్నారి రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే కాలం ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అత్యంత కీలకమని వివరించారు. ఈ సమయంలో పోషకాహారం, క్రమం తప్పని వైద్య పరీక్షలు, తల్లి–శిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, శ్రీ చూర్ణం చక్రపాణి, సద్ది జయపాల్ రెడ్డి, నాయకులు వెంకట్రాం రెడ్డి, మహేష్, అంగన్‌వాడీ టీచర్లు పోచమ్మ, పుష్పమ్మ, శైలజ, మంగమ్మ, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహనపై గోడ పత్రిక ఆవిష్కరణ




**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన వచ్చే ఆరోగ్య సమస్యలతో పాటు జరిగే అనర్థాలను తెలియజేస్తూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన గోడ పత్రిక (స్టిక్కర్)ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వీ లక్ష్మారెడ్డి (సర్కిల్ ఇన్ స్పెక్టర్, Women and Children Safety Wing, Gachibowli) వారి కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించి తదనంతరం మాట్లాడుతూ " ప్రపంచ ఆరోగ్యసంస్థ వారు మే నెల 31వ తారీఖునాడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని 1988వ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు" అని అన్నారు.ఈ సంవత్సరపు నినాదం ' నికోటిన్ మరియు పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవాలని పిలుపునివ్వడం"లి అని అన్నారు. " లిఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వలన ప్రజల ఆరోగ్యానికి, సమాజానికి, పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన పెంచడమే"లి అని అన్నారు. " పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులను సేవించడం వలన ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 80 లక్షలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు తెలియజేస్తున్నాయి" అని అన్నారు. " ముఖ్యంగా యువత ధూమపానానికి బాగా అకర్షితులవుతున్నారు. పొగ త్రాగడం వలన ఊపిరితిత్తుల, గుండె సంబంధిత జబ్బులు, ఊపిరితిత్తుల, ఉదరకోశ క్యాన్సర్ తో పాటు క్షయ, దంతక్షయం, అల్సర్, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి" అని అన్నారు. " పొగాకులో ఉండే నికోటిన్ అనే రసాయనం వలన రక్తపోటు, పక్షవాతం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, అజీర్తి వంటి అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు తమ నివేదికల ద్వారా హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో స్మోకింగ్ కారణంగా యేటా 13.5 పైచిలుకు లక్షల మంది మృత్యువాత పడుతున్నారని నివేదికలు తెలియజేస్తున్నాయి. పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, సిగారు, గుట్కా, పాన్ పరాగ్, హుక్కా, బీడీ, నశ్యము మొదలైన వాటిని అనేక రూపాలలో వినియోగిస్తున్నారు. నమలడం, పీల్చటం లాంటి మొదలైన పద్ధతులలో వీటిని ఉపయోగించే వారితో పాటు ప్రక్కన ఉండి పొగ పీల్చే వారు కూడా పైన ఉదహరించిన రోగాల బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. దీనినే 'సెకండ్ హ్యాండ్ స్మోకింగ్' అంటారు. ఈ సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ ప్రభావం పిల్లలపై అధికంగా ఉంటుంది. ఒక సిగరెట్ కనుక తాగితే మనిషి యొక్క జీవితకాలంలో 20 నిమిషాల ఆయుష్షు తగ్గినట్టే. పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన ఆరోగ్యం క్షీణించడం, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా చివరకు ప్రాణనష్టం కూడా జరుగుతూ ఉంది. ఆరోగ్యమే మహా భాగ్యము కావున ఈ పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉన్నప్పుడే మన ఆరోగ్యం మన చేతులలో ఉంటుంది. పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగం మరియు ఎగుమతులలో చైనా, ఇండియా మొదటి రెండు స్థానాలలో ఉండగా బ్రెజిల్, ఇండోనేషియా తరువాతి స్థానాలలో ఉన్నాయి. భారతదేశంలో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ మరియు కర్నాటక తదితర రాష్ట్రాలలో పొగాకును ఎక్కువగా పండిస్తున్నారు. ప్రతి ఒక్కరూ పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి యోగా, ధ్యానం వంటి మంచి అలవాట్లతో పాటు పౌష్టికాహారం తీసుకుని మంచి జీవనంతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి" అని అన్నారు. " పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులను సేవించేవారు వాటిని మానాలంటే పొగ త్రాగాలని అనిపించినపుడు ఆరోగ్యకరమైన చిరు తిండ్లను తినడం ద్వారా మరియు నారింజ, బత్తాయి, ద్రాక్షా వంటి పండ్లను తినడం లేదా పండ్ల రసాలను త్రాగడం, చూయింగ్ గమ్ నమలడం, చాక్లెట్లు తినడం, పుదీనా ఆకులు లేదా పుదీనా నీరు త్రాగడం, పచ్చి కూరగాయలు తినడం, మంచినీరు ఎక్కువగా త్రాగడం, దాల్చిన చక్క, యాలకులు, లవంగాలను నమలడం, గోరువెచ్చని పాలు త్రాగడం, నిమ్మకాయ నీరు త్రాగడం ద్వారా ఈ దురలవాట్లను మానవచ్చు" అని తెలిపారు. " దీనికి సంకల్పబలం ఉంటే ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చు, కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వీ శ్రీహరిబాబు, కొత్తపల్లి కోటేశ్వరరావు, అమ్మయ్య చౌదరి, రావు, సత్యనారాయణ, వాణీ సాంబశివరావు, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 50 శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాల పంపిణీ



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** వానాకాలం–2026 సీజన్‌కు గాను రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాల పంపిణీని గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వద్ద ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి కే. శివప్రసాద్, పటాన్‌చెరు ఆత్మ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, హాజరై రైతులకు విత్తనాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ జీలుగా పంటను పచ్చిరొట్ట ఎరువుగా వినియోగించడం వల్ల భూసారం పెరగడంతో పాటు తదుపరి పంటలకు మెరుగైన దిగుబడులు లభిస్తాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జీలుగా విత్తనాల క్వింటాల్ ధర రూ.16,350 కాగా, 50 శాతం రాయితీతో రైతులు రూ.8,175 చెల్లించి పొందవచ్చని తెలిపారు. 30 కిలోల బస్తా ధర రూ.2,452.50గా ఉందని పేర్కొన్నారు. ఒక బస్తా విత్తనాలు రెండున్నర ఎకరాల సాగుకు సరిపోతాయని వెల్లడించారు. భూమి పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్‌తో వ్యవసాయ అధికారుల నుంచి అనుమతి పొందిన రైతులు గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో విత్తనాలు తీసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం 500 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశం, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య వ్యవసాయ అధికారి డి. శ్రీనివాసరావు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యదర్శి జె. లక్ష్మణ్, కౌన్సిలర్లు, రైతులు పాల్గొన్నారు.

# పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలియజేసిన యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ వివాహ వార్షికోత్సవం సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, కాశినాథ్ యాదవ్, అభి గౌడ్, వెంకటకృష్ణ, లలన్ తదితరులు పాల్గొన్నారు.

